# వాస్తవం

సోమవారం
16.03.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## 22న రైతు భరోసా
## మొదటి విడత నిధులు



8లో..


# మోగిన ఎన్నికల భేరి

## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం

- కేరళ,అస్సాం,పుదుచ్చేరికి : ఏప్రిల్ 9న
- తమిళనాడుకు : ఏప్రిల్ 23 (ఒకేదశలో)
- బెంగాల్‌కు : ఏప్రిల్ 23,29న పోలింగ్ (రెండు దశల్లో)
- మే 4న అన్ని రాష్ట్రాల ఫలితాల విడుదల
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

9లో..




దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరుగనున్నాయి. తమిళనాడులో కూడా ఒక దశలో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రం రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29న ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

తమిళనాడు, బెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో మొత్తం 824 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17.4 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. వీరిలో అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 6.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.70 కోట్లు, అసోంలో 2.50 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఐదు రాష్ట్రాల్లో 2.19 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, దాదాపు 25 లక్షల మంది ఎన్నికల అధికారులు ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారు. 126 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న అసోం అసెంబ్లీ పదవీకాలం మే 20న ముగియనుండగా, 30 నియోజకవర్గాలున్న పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగుస్తుంది. కాగా, 234 నియోజకవర్గాలున్న తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10న, 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీ పదవీకాలం మే 23న, 294 స్థానాలున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న ముగియనుంది.

### అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్

ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే పలు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్టు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపురలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న, గుజరాత్, మహారాష్ట్రలోని మూడు శాసనసభ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనున్నట్టు చెప్పారు. మే 4న ఫలితాలు ప్రకటించనున్నట్టు వెల్లడించారు.

- ఐదు రాష్ట్రాలు, యూటీల్లోని మొత్తం 824 శాసనసభ స్థానాలకు ఎన్నికలు
- ఓటు వేయనున్న 17.4 కోట్ల మంది ఓటర్లు
- షెడ్యూల్ ప్రకటనతో ఈ రాష్ట్రాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి

### వివాదాలపై స్పందించబోం..

ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు.

### ఈవీఎంల కంటే ముందే బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి

ఓట్ల కౌంటింగ్‌లో పారదర్శకత పెంచేందుకు పలు చర్యలు చేపట్టినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ పూర్తయ్యే రెండు రౌండ్లకు ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి చేస్తామని చెప్పారు. కౌంటింగ్ పూర్తయిన 72 గంటల్లోగా, ఎన్నికలకు సంబంధించిన మొత్తం గణాంకాలను ఈసీఐనెట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న, తమిళనాడు మే 10, అస్సాం మే 20, కేరళ మే 23, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగియనున్నది. బెంగాల్‌లో 6.4 కోట్ల మంది , తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.7 కోట్లు, అస్సాంలో 2.5 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

## డ్రగ్స్ టెస్ట్‌కి నేను రెడీ

డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.



2లో..

డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకం డ్రగ్స్ వినియోగాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది

- ఇప్పటికే చాలాసార్లు చెప్పా
- డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుంది
- డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకం
- డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణం
- ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటమా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

## రిటైర్డ్ ఉద్యోగుల చావుకు రేవంతే బాధ్యుడు

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రాక ఇప్పటికే 60 మంది వరకు చనిపోయిండ్రు

ఇంకెంతమంది చనిపోతే ఈ కాంగ్రెస్ సర్కార్ మేల్కొంటుంది?

బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్

సిద్దిపేట పట్టణంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ దీక్షకు సంఘీభావం



**సిద్దిపేట, మార్చి 15 :**

పెన్షన్ బెనిఫిట్స్ రాక రిటైర్డ్ ఉద్యోగుల ప్రాణాలు పోతున్నా రేవంత్‌రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ శాసనసపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పటికే 60 మంది చనిపోయారని, వారి చావులకే సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యుడని అన్నారు. ఇంకెంత మంది చనిపోతే ముఖ్యమంత్రి స్పందిస్తారని ప్రశ్నించారు. బెనిఫిట్స్, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సిద్దిపేటలోని అంబేదర్ చౌరస్తాలో చేపట్టిన నిరహార దీక్షా శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. 35 ఏండ్లు కష్టపడి పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులను రేవంత్‌రెడ్డి సర్కార్ రోడ్డుమీదకు (మిగతా 8లో..)

# కట్కుపల్లిలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని కట్కుపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శాంతి, సుభిక్షం కోసం భక్తులు ప్రార్థనలు చేశారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి, శాంతి, సౌభాగ్యం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శివాలయంలో ప్రత్యేక పూజలు

**నిర్వహించిన వార్డ్ మెంబర్ ముక్త సంతోష్ కుమార్**



**వాస్తవం : జైపూర్ 15**

ఆర్య వైశ్య యువత జైపూర్ మండలం ఇందారం గ్రామ మొదటి వార్డు సభ్యులు ముక్త సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, ఇందారం గ్రామానికి చెందిన చుంచుల బాలు - సంధ్య కుమారుడు చుంచుల సాయివినయ్ అనారోగ్య రీత్యా ప్రస్తుతం యశోద హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకొని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ముక్త సాయికిరణ్,సంతోష్ సుజీత్, పిన్న శేఖర్, రవీందర్ గ్రామ యువత పాల్గొన్నారు.

# పూడూరులో ఘనంగా పోచమ్మ బోనాలు

**వాస్తవం : కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరులో రెడ్డి కుటుంబాల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను మహిళలు వైభవంగా తీశారు. బోనమెత్తిన హిజ్రాల పూనకలు, పోతారాజుల విన్యాసాలు, రెడ్డి సామాజిక వర్గం మహిళలు బోనమెత్తగా, డప్పు, చెప్పుళ్లతో గ్రామ పురవిధుల మీదుగా పోచమ్మతల్లీ టెంపుల్ వరకు వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి, పంటలు, కుటుంబాలను చల్లగా చూడాలని కోరుతూ పిల్లలు, మహిళలంతా కలిసి మొక్కుకున్నారు. పోచమ్మ బోనాల సందర్భంగా బంధువులు, స్నేహితులతో ఊరంతా సందడిగా మారింది. పోచమ్మ తల్లికి



బోనాల సమర్పణ సందర్భంగా రెడ్డి కుటుంబాల్లో బంధువుల రాకతో ఏ ఇళ్ళు చూసిన పేరెంటాలను తలపించింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోనాల ఉత్సవాల్లో పాల్గొని పోచమ్మ తల్లికి పూజలు చేశారు. పూడూరు గ్రామాన్ని, ప్రజలను అన్ని విధాలుగా కాపాడాలని ఎమ్మెల్యే పోచమ్మ తల్లిని వేడుకున్నారు. పూడూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు చిలివేరి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బిడి లక్ష్మారెడ్డి, సంఘం నేతలు అబ్బిడి మల్లారెడ్డి, పాతురి రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి మాజీ ఉపసర్పంచ్,బండ లింగారెడ్డి, మనోహర్ రెడ్డి, భూషణ్ రెడ్డి,రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,కరీంనగర్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, వికాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మల్యాల సిఐ నీలం రవి, కొడి మ్యాల ఎస్సై సందీప్, పోలీసు సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు.



# డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ

**ఇప్పటికే చాలాసార్లు చెప్పా**

**డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుంది**

**డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకం**

**డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ**

**బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణం**

**ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటం సిగ్గుచేటు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్: డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులే మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగాన్ని బీఆర్ఎస్ కూడా తీవ్రంగా ఖండిస్తుందని కేటీఆర్ తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, అక్రమంగా విక్రయించినా, వారికి ఎలాంటి రాజకీయ పలుకుబడి ఉన్నప్పటికీ వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సూచించారు. అయితే డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణమైన రాజకీయాలు అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ కేసును బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలకు వాడుతున్నారని విమర్శించారు. నేను ఎప్పుడైనా డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ పునరుద్ఘాటించారు. డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పానని గుర్తుచేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రతిపాదనను స్వాగిస్తున్నానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ముందుండి ఆదర్శంగా నిలబడాలన్నారు. ఇక, ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటంపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ఇకపై తన పేరును డ్రగ్స్ కేసులో అనవసరంగా లాగితే చట్టపరమైన నోటీసులు ఇస్తామని హెచ్చరించారు.

# కాటారంలో ఘనంగా కాన్షీరాం 92వ జయంతి



**వాస్తవం: కాటారం**

కాటారం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు, బహుజనులు అణగారిన వర్గాల రాజకీయ సాధికారత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు కాన్షీరాం గారి 92వ జయంతి వేడుకలు బహుజన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఆయన చూపిన మార్గంలో బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, కాటారం సబ్ డివిజన్ దళితబంధు అధ్యక్షుడు నౌళ్ల సంపత్ తో పాటు బహుజన వర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శివాజీ నిత్యాన్నసత్రం నిర్మాణానికి భూమి పూజ

**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఆరే క్షత్రియ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన శివాజీ నిత్యన్నదాన సత్రం, భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆరే క్షత్రియ సంఘం ప్రతినిధులు, కులస్తులు పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం, ఇతర కార్యక్రమాలకు వచ్చే ఆరే కులస్తులకు బసతోపాటు, నిత్యాన్న సత్రం సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు.


జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## ప్రజా ప్రభుత్వంలో

# కొత్త పింఛన్ల జాడ ఎక్కడ ?

- పెన్షన్ల కోసం అర్హుల నిరీక్షణ
- కుప్పలు తెప్పలుగా పెన్షన్ దరఖాస్తులు
- గ్రామ కార్యాలయాల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు
- కొత్త వాటి కోసం ఎదురుచూపులు
- గత నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ల స్కీం బంద్ చేసిన ప్రభుత్వాలు



**చర్ల : వాస్తవం**

మండలంలో కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకోవడానికి వందలాది మంది అర్హులు నిరీక్షిస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి ఈ దరఖాస్తులు తీసుకోకపోవడంతోనే సరిపెడుతున్నారు. మండలంలో అనేక మంది పింఛన కోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత ఎన్నికల హామీ ప్రకారం ఆసరా చేయూత పెన్షన్లు 4000, దివ్యాంగుల పెన్షన్లు 6000 లకు పెంచుతామని హామీ చేసింది, కానీ బడ్జెట్ సమావేశాల ఆలస్యం కారణంగా, ఏప్రిల్ నెల తర్వాత చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్రామపంచాయతీ ఉద్యోగులతో ఆరా తీస్తూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప. ప్రయోజనం లేకుండా పోతుంది, ప్రస్తుతం మండలంలో 5082 మందికి పెన్షన్ ఇస్తున్నారు, వృద్ధాప్య పెన్షన్ 2171 మందికి , వితంతు 1931, ఒంటరి మహిళలు 366, వికలాంగులు, దివ్యాంగులు 614, మెడికల్ పెన్షనలు 65 మంది తీసుకుంటారు. ప్రస్తుతం ప్రభుత్వం వృద్ధులకు రూ. 2వేలు, దివ్యాంగులకు రూ. 3వేలు, ఒంటరి మహిళలకు రూ. 2వేలు, మెడికల్ పేషంట్లతో కలిపి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇస్తోంది. ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ , వితంతు పెన్షన్, ఒంటరి మహిళలు కొత్త పెన్షనల కోసం దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం సామాజిక పెన్షనలు వస్తున్న వృద్ధులు అనారోగ్యంతోగానీ, ప్రమాదవశాత్తు గానీ చనిపోతే వెంటనే ఆ కుటుంబానికి చెందిన అతని భార్య లేదా భర్తకు వెంటనే స్పౌజ్ క్రింద ఆ పెన్షనను మంజూరు చేస్తున్నారు. అయితే కొత్త వారి నుంచి మాత్రం దరఖాస్తులు స్వీకరించడం లేదు. దీంతో ఇటీవల 60 సంవత్సరాలు నిండిన వారు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, మొత్తం కలిపి 3,000 మంది దాకా పింఛన కోసం దరఖాస్తు చేసి నిరీక్షిస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పాలన సమస్యల పరిష్కార వేదికకు పింఛన మంజూరు చేయాలని వినతులు అధికంగా వస్తున్నా పెన్షన్ దారులను కరుణించట్లేదని పింఛన్దారులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు.

## అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్లపై కేసు నమోదు




**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రూరల్ మండలానికి చెందిన పాత కొడుముంజ గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లను ఆదివారం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. వివరాల ప్రకారం.....పాత కోడిముంజ గ్రామము నుండి సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా అట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లు టిఎస్ 02 యుఎ7028 డ్రైవర్ వడ్డె కృష్ణ, ఓనర్ చంద్రంపేట రమేష్, టిఎస్02 యుసి3653 డ్రైవర్ లకావత్ సాయి కుమార్, ఓనర్ లక్ష్మా రెడ్డిల పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ... సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోకుండా మట్టి గాని, ఇసుక గాని అక్రమంగా తరలించిన ట్లయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అర్హులందరికి ఇందిరమ్మ గృహాలు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వాస్తవం: చందుర్తి**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికి ఇందిరమ్మ గృహాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ....పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించే దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అన్నం మిగిలిందా?

# పారవేయకండి..పంచిపెడదాం

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వాస్తవం : వేములవాడ**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ నిత్యాన్న సత్రం సిలివేరి మల్లేశం అధ్యక్షతన ఆదివారం భవన నిర్మాణంకొరకు భూమి పూజచేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో మిగిలిన వంటకాలను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్కు సమాచారం అందించగా స్పందించి మిగిలిన అన్నం సేకరించుకొని భీమేశ్వర ఆలయంవద్ద గల పార్వతీ పురం వద్ద దాదాపు 600 మంది భక్తులకు అన్నార్తులకు పంపిణీ చేశారు. మీఇంట్లో గాని ఫంక్షన్లల్లో గాని మిగిలిన ఆహార పదార్థాలు పడవేయకుండా మై వేముల వాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు లేదా, ట్రస్ట్ ఫోన్ నంబర్ 92469 39388, 89855 88060లకు సమాచారం అందిస్తే అట్టి మిగిలిన ఆహార పదార్థాలను పేదలకు అన్నార్తులకు పంచి పెట్టడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, సిలివేరి మల్లేశం, బోరుగాయ మల్లేశం, వరంగల్ వాస్తవం రిపోర్టర్ అనిల్, తది తరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులలకు సన్మానం

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నూతన పాలకవర్గం ఏర్పడి 100 రోజులైన సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పారిశుద్య కార్మికులను ఆదివారం సన్మానించి నిత్యావసర వస్తువులను అందించారు .ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ...గ్రామంలో చెత్తను సేకరించి డ్రైనేజీలను శుభ్రపరుస్తు ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలిచే వీరి సేవలు వెలకట్టలేనివని, స్వచ్ఛ భారత్ లో కీలక పాత్ర పోషిస్తున్నారని,వీరికి రక్షణ పరికరాలు, మెరుగైన వేతనాలు, సామాజిక గౌరవం కల్పించడం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మాందాల శారద, ఉప సర్పంచ్ అన పర్తి నరేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నరేందర్, పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION

# డాక్టర్ పెరుక రాజుకు సాహితీ కళా సేవా పురస్కారం

**వాస్తవం: చందర్తి**

ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, ఆర్మీ సైనికుడు చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ పెరుక రాజు సాహిత్యంలో చేస్తున్న విశిష్ట కృషికి గాను ప్రతిష్ఠాత్మకమైన "సాహితీ కళా సేవా పురస్కారం -- 2026" కు ఎంపికయ్యారు. తెలుగు భాషతో పాటు సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో అన్ని భారతీయ భాషల్లో ఆయన చేస్తున్న అసాధారణ సాహిత్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సాహితీ కళా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వప్న కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. భాగ్యనగరంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఉగాది సంబరాల సందర్భంగా ఈ సాహితీ పురస్కారాన్ని డాక్టర్ పెరుక రాజుకి ప్రదానం చేయనున్నారు. భారతమాత గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డ అయిన డాక్టర్ పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖకు చెందిన భారత ఆర్మీలో జూనియర్ అధికారి హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. జాతీయ కవిగా, రచయితగా, అనువాదకుడిగా డాక్టర్ పెరుక రాజు అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు. ఆయన రచనల్లో వేపపూతల ఒగరుదనం, మావిపిందెల పులుపుదనం, చెరకు ముక్కల తియ్యదనం మేళవించి ఉంటాయి. అవి చదివిన పాఠకుల మనుగడను మకరందమయం చేసే శక్తి కలిగివుంటాయి. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డాక్టర్ రాజు ముందంజలో ఉన్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. "ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అన్నది ఆయన జీవన తత్వం. డాక్టర్ పెరుక రాజు స్వర్ణ కంకణం, నంది పురస్కారం వంటి గౌరవాలతో పాటు ఈ సంవత్సరం సంక్రాంతి విశిష్ట కవి రత్న, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం విశ్వ సాహితీ కళా వేదిక పురస్కారం, అంతర్జాతీయ మాతృభాష విశిష్ట సాహితీ పురస్కారం, అలాగే గత వారం నవ భారత కళా క్షేత్ర పురస్కారం వంటి అనేక గౌరవాలను అందుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మక సత్కారాలు అందుకుని, జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వ



రంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక కావడంతో పుట్టినూరు మిత్రులు, సాహితీ అభిమానులు, "మై గిఫ్ట్" సంస్థ సభ్యులు, ఆర్మీ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో చెరువులకు పునరుజ్జీవ వైభవం

## జిల్లా కలెక్టర్ కుమార దీపక్

**మంచిర్యాల : వాస్తవం**



జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా చెరువుల పునరుజ్జీవ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేవమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువు పునరుజ్జీవ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెరువులలో నీళ్లు నిండేలా చెరువులకు పూర్వ వైభవం కల్పించేలా ప్రభుత్వం పునరుజ్జీవ చర్యలు చేపడుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న పైళ్లను పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నిజాయితీని చాటిన చిన్నారి

**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలో మొబైల్ ఫోన్ రోడ్ పై దొరకగా పోలీస్ స్టేషన్‌లో చిన్నారి అప్పగించాడు. నిజాయితీని చాటాడు. ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ వివరిస్తూ....సిరిసిల్ల పట్టణ పరిధిలో రోడ్ పై పండుగు సుమిత్ ఆర్యన్ రెడ్డి( 10) అనే చిన్నారికి గాంధి చౌక్ ఏరియాలో మొబైల్ ఫోన్ దొరకగా నిజాయితిగా పోలీస్ స్టేషన్‌లో అప్పగించగా దానిని పోగొట్టుకొన్న సిరిసిల్ల పట్టణంలోని శాంతి నగర్‌కి చెందిన నూతి రమేష్‌గా గుర్తించి ఆదివారం అప్పగించారు. చిన్నారి పండుగు సుమిత్ ఆర్యన్ రెడ్డిని అభినందిస్తూ ఇలాగే ప్రతీ ఒక్కరూ నిజాయితీగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.

# ముగిసిన విగ్రహా ప్రతిష్ఠాపన పనులు



**వాస్తవం -ముప్కాల్:**

ముప్కాల్ మండలం వెంచిర్యాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండారి మల్లన్న విగ్రహా ప్రతిష్టపన కార్యక్రమం ఆదివారం రోజుతో ముగిసినట్లు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వారోత్సవాల సందర్భంగా ముప్కాల్ మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు ముస్కు భూమేశ్వర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తూ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మండల ప్రజాప్రతినిధులను సైతం ఆలయ కమిటీ సభ్యులకు స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. విగ్రహా వారోత్సవాల కార్యక్రమంను విజయవంతం చేయడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ నిమ్మల రాజమణి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ఆలయ అర్చకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కొనసాగుతున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'



**వాస్తవం -ముప్కాల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాల కొరకై ప్రవేశపెట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు ఉదయం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని సర్పంచ్ ఏట్టెం మహేష్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా గ్రామస్తులకు ఎనలేని సేవలను అందిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బందిని సైతం శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంతో పాటు వెంచిర్యాల, నల్లూర్, రెంజర్ల, కొత్తపల్లి, నాగంపేట్ గ్రామాల్లో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పనులు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి దేవేందర్, కారోబార్ కిషోర్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



**వాస్తవం, దౌల్తాబాద్, మార్చి 15:**

యువత క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ పంజ స్వామి అన్నారు. దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో రాక్ స్టార్ క్రికెట్ టీంకు టీ షర్ట్‌లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం పెరుగుతుందని, ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. క్రీడలు మనలో క్రమశిక్షణ, ఐక్యత, సహకారం వంటి మంచి లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం చాలా అవసరమని, యువత తమ ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. యువత క్రీడల ద్వారా శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, రాక్ స్టార్ క్రికెట్ టీం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### మారబోయిన రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో

# కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధిస్తాం

**హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్**

**వాస్తవం : శేర్లింగంపల్లి**

బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటె స్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో వారిని హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో అసెంబ్లీలో అత్యధిక కార్పొరేటర్ స్థానాలలో విజయం సాధిస్తాం, బీజేపీ తిరుగులేని



శక్తిగా అవతరించి, అవినీతి కాంగ్రెస్ , బీఆర్ఎస్ పాలనను అడ్డుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు కలివేముల మనోహర్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రావు , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శి రాజు యాదవ్ , సుబ్బారావు , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్ , రవి ముదిరాజ్ , గంగుల అశోక్ నాయి , రాజ్ కుమార్ ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు నరసింహ,మల్లేష్,రాజేష్,గిరి,కార్యకర్తలు పాల్గొన్నారు.

### గోనెల విజయలక్ష్మి దశదినకర్మలో

# చర్ల కాంగ్రెస్ నాయకులు



**చర్ల : వాస్తవం**

చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం టేకులపల్లి మండలం ముత్యాలమ్మ పాడు గ్రామంలో మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి దశదినకర్మలకు హాజరైనారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి కుటుంబ సభ్యులను, చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల గోపాల బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఆవుల పుల్లారావు, గోనెల విజయలక్ష్మి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు గోనెల కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని సూచించారు. విజయలక్ష్మి జడ్పీ చైర్మన్ గా ఖమ్మం జిల్లాలో చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వారు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డితో కలిసి ముచ్చటించారు.

# కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

**నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రవీణ్ జె టోనీ**

**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గడ్డమీది సావిత్రి - శ్రీనివాస్ గౌడ్ గృహప్రవేశం నేడు నిర్వహించగా ఇట్టి కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది.అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కెకె మహేందర్ రెడ్డి పంపించిన చిరు కానుక ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా అందిచ్చారు. లబ్ధిదారులు ప్రజా పాలన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ,కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ కేటీ



ఆర్ ప్రజా ప్రభుత్వాన్ని బదునాం చేసుడు మానుకోవాలి, అసత్య ఆరోపణలతో అబద్దాలు ప్రచారం చేసుడు మానుకోవాలి పది ఏళ్లలో ఏ ఒక్క ఊర్లో ఇల్లు కట్టలేని మీరు ప్రజా ప్రభుత్వాన్ని నిందిస్తూ ఒక ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని అనడం బాధాకరమైన అంశం. ఇప్పటికైనా కళ్లు తెరిచి మీ సొంత నియోజకవర్గంలో జరుగుతున్న ఇందిరమ్మ గృహప్రవేశాలలో మీరు హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె (టోనీ) మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ళ నర్సింగం గౌడ్ మునిగేల రాజు, సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య- నర్సయ్య , ఉప సర్పంచ్ సిరిసిల్ల వంశీ, వార్డ్ మెంబర్ బుర్ర వినోద,గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిత , ఏ ఎంసీ డైరెక్టర్ పొన్నాల పరశురాం , కొత్త రవి , కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , గడ్డం మధుకర్ (చోటు) ,కుమారస్వామి, కిషన్, వినోద్, వినేష్ మరియు నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**శంకరపట్నం : వాస్తవం :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో రెడ్డి కుటుంబాల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను మహిళలు వైభవంగా తీశారు. మహిళలు బోనమెత్తగా, డప్పు, చెప్పుళ్లతో గ్రామ పురవిధుల మీదుగా పోచమ్మతల్లి టెంపుల్ వరకు వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పాడి, పంటలు, కుటుంబాలను చల్లగా చూడాలని కోరుతూ పిల్లలు,మహిళలంతా కలిసి మొక్కులు చెల్లించారు.పోచమ్మ బోనాల సందర్భంగా బంధువులు, స్నేహితులతో ఊరంతా సందడిగా మారింది.పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ సందర్భంగా రెడ్డి కుటుంబాల్లో బంధువుల రాకతో ఏ ఇళ్ళు చుసినా పేరంటాలను తలపించింది. ఇప్పలపల్లి గ్రామాన్ని, ప్రజలను అన్ని విధాలుగా కాపాడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీం నగర్ జిల్లా రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి ( ఆర్ బి వి ఆర్ ఆర్) డైరెక్టర్ చింతి రెడ్డి రమణారెడ్డి, ఇప్పలపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు గీట్ల సంపత్ రెడ్డి, గీట్ల లక్ష్మారెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గం సభ్యులు, రెడ్డి బాంధవులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డు అందుకున్న భీమనాథుని సత్యనారాయణ

**వాస్తవం : భూపాలపల్లి**

బహుజన సాహితి అకాడమీ సేవా రత్న నేషనల్ అవార్డు -2026 సంవత్సరమునకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన భీమనాధుని సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. భీమనాధుని సత్యనారాయణ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాలో ఉన్న పద్మశాలి కులస్తులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ పద్మశాలి సంఘం లో నిత్యం సంఘం అభివృద్ధికి కృషి చేసినందుకు మార్చి 15వ తేదిన ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ 18వ నేష




నల్ కాన్ఫరెన్స్ నిర్వహించగా జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ , జాతీయ ప్రధాన కార్యదర్శి యు. సుబ్రమనియన్, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ కుమారస్వామి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏట ప్రజా ఉద్యమ కారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు



### ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**వాస్తవం : శేరిలింగంపల్లి :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు. ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ. 5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ. 3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ గిఫ్ట్‌లుగా 800 వందలు మందికి అందజేసారు. మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్‌లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం మరియు విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూదన్, అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య ప్రియ, మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, మోహన్ ముదిరాజ్, ముప్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్ గౌడ్ , కృష్ణ పటేల్, డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్, వినయ్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సభ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నలింగపూర్ గ్రామంలో మల్టీవర్కర్లకు ఘన సన్మానం



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల తంగళపల్లి మండలం చిన్నలింగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ శ్యాగ విజయ దేవేందర్ ఆధ్వర్యంలో మల్టీవర్కర్లను ఘనంగా సన్మానించారు. గ్రామంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న మల్టీవర్కర్ల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి నిత్య అవసర సరుకులు అందించి సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో మల్టీవర్కర్ల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల రవి ..వార్డు సభ్యులు చిరంజీవి, శంకర్, స్వామి, భాగ్య భూమయ్య, రవళి తిరుపతి, శ్రవంతి తిరుపతి, మాజీ ఎంపీటీసీ శ్యాగ దేవేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది నర్సయ్య, లక్ష్మి, ప్రభాకర్, నర్సయ్య.పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ప్లాస్టిక్ కన్నా ప్రమాదకరం

### డిసి సమ్మయ్య




**వాస్తవం : రాజేంద్రనగర్**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ప్లాస్టిక్ కన్నా ఎక్కువ ప్రమాదకరమైనవని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హుడా కాలనీ తో పాటు పలు కాలనీలలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. అంతేకాకుండా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమవతి పేట్, కిస్మత్ పూర్ వార్డుల్లో శానిటేషన్ డిఈ రామచంద్ర రాజు, రాజేష్, డిపిఓ స్వాతి ఈ వేస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసి సమ్మయ్య మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే లెడ్, మెర్క్యూరీ, క్యాడ్మియం మూలకాలు భూమిలో కలవడం వల్ల పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని చెప్పారు. రీసైక్లింగ్ ప్రాసెస్ ద్వారా ఈ వ్యర్థాలు భూమిలో కలవకుండా ఉంటాయని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ వేస్ట్ కలెక్షన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పాత మొబైల్ ఫోన్లు, చార్జర్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు మొదలగు ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు ఈ వేస్ట్ సెంటర్లలో అందించవచ్చని తెలిపారు. వీటిని స్వీకరించేందుకు కాలనీలలో ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్లు, స్టాల్ల ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజ లు తమ పాత ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ సెంటర్లలో అందించి రివార్డు పాయింట్లను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఓ లక్ష్మణ్, ఎస్ హెచ్ జి మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Regd 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

## గోవాలో ఘనంగా ముగిసిన సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

# తొలి జాతీయ మండలి సమావేశాలు

**గోవా, మార్చి 15:వాస్తవం**

దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన మరియు వారి వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జెఎఫ్ఐ) తొలి జాతీయ మండలి సమావేశాలు గోవాలో ఘనంగా నిర్వహించబడ్డాయి. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ సమావేశాలు మార్చి 14, 15 తేదీలలో మహారాజా అగ్రసేన్ భవన్లో విజయవంతంగా జరిగాయి.

ఈ సమావేశాలకు ఎస్‌జెఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు సందీప్ దీక్షిత్ అధ్యక్షత వహించగా, దేశంలోని పలు రాష్ట్రాల నుండి సుమారు 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్. పి. చెకుట్టి, జాతీయ ఖజాంచి కె. పి. విజయకుమార్తో పాటు వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యులు పాల్గొన్నారు. గోవా జర్నలిస్టుల సంఘ ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

**తెలంగాణ నుండి పాల్గొన్న ప్రతినిధులు**

తెలంగాణ రాష్ట్రం తరఫున ఎస్‌జెఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఆనందం పులిపాలుల సమావేశంలో పాల్గొని సీనియర్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

**సమావేశంలో ఆమోదించిన ముఖ్య తీర్మానాలు**

సమావేశం ముగింపులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు పలు కీలక తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలి స్టులకు నెలకు కనీసం రూ.25, 000 కంటే తక్కువ కాకుండా జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి.సీనియర్ జర్నలిస్టులందరినీ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం పరిధిలోకి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలు అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో జర్నలిస్టులకు సహాయం అందించేందుకు కేంద్ర నిధులతో ప్రత్యేక జర్నలిస్టుల




సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి. మీడియా రంగంలో వస్తున్న మార్పులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సుప్రీంకోర్టు పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి ఆధ్వర్యంలో జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.సమాజానికి దశాబ్దాలుగా సేవలం దిస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్ర భుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశం ఏకగ్రీవంగా కోరింది. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన గోవా యూనిట్ సభ్యులకు మరియు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులకు జాతీయ అధ్యక్షుడు సందీప్ దీక్షిత్ కృతజ్ఞతలు తెలిపారు. గోవాకు చెందిన ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు సుహాసిని ప్రభు కోయంకర్ తొలత స్వాగత ఉపన్యాసం చేశారు .అనంతరం వివిధ రా ష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి ప్రతి చర్చలో పాల్గొని ఆ రాష్ట్రాల లో నెలకొన్న పరిస్థితులను వివరించారు. డాక్టర్ పి జనార్ధన్ డాక్టర్ పేరాట పరమేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ చంద్ర ప్రకాష్ భరద్వాజ్ మధ్య ప్రదేశ్ పాండా ఒరిస్సా కే శాంత కుమారి కర్ణాటక ఆర్ రంగ రాజ్ తమిళనాడు డాక్టర్ జైపాల్ అబ్రహం పటేల్ మహారాష్ట్ర నుండి ప్రసంగించారు. వీరితోపాటు ఆర్ పి సాంబ సదాశివారెడ్డి కర్ణాటక, జార్జి కళ్లి వాయ లిల్ న్యూఢిల్లీ, గౌరీ దాసన్నాయర్ కేరళ ఎస్సభా నాయకన్ పశ్చిమబెంగాల్ అశ్విని కుమార్ జమ్మూ కాశ్మీర్ ప్రదీప్ పుటాలే ఉత్తరాఖండ్ రిమాశర్మ అస్సాం, అభిజిత్ పాండే బీహార్ శాస్త్రి రామచంద్రన్ ఢిల్లీ ఫ్రాంక్కో లూయిస్ కేరళ , గురుదాస్ ఎస్ సావాల్, అలెగ్జాండర్ సామ్ కేరళ, జి విశ్వనాథ్ మిశ్రా మహారాష్ట్ర వంశి సెట్ చండీగర్, జాన్ మండ కయ్యం కేరళ ప్రబుతులు చర్చల్లో పాల్గొన్నారు. సంఘంలో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ కొంత మందిని చేర్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ సమావేశం తీర్మానించింది. అనంతరం గోవాకు చెందిన ఆహ్వాన సంఘ నేత సుభాష్ నాయక్ వందన సమర్పణ చేశారు.

---

# మందమర్రి పట్టణ కాంగ్రెస్ పదవి దక్కేదెవరికో?

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని వేలం పెట్టారంటూ గుసగుసలు**

**వలస వాదులకు వంతపాడుతూ.. సీనియర్లకు చెక్ పెడుతున్నారంటూ లుకలుకల**

**అధ్యక్ష పదవి రేసులో పట్టణానికి చెందిన ఒక కాంట్రాక్టర్ను తెరపైకి తెస్తున్నారంటూ వాదనలు నిజమేనా..?**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణ అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పాలన తీరు ఆ పార్టీ అనుసరిస్తున్న విధి విధానాల విధానాలు, ఆ పార్టీ నాయకులను గందరగోళంలో ముంచెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆ పార్టీ నాయకుల పరిస్థితి ఎలా ఉందంటే ..అనుకున్నదొక్కటి.. అయ్యింది ఒక్కటి ..బోల్తా కొట్టిందిలే.. చెన్నూరు బుడతా.. అనే పాటను తలపించే విధంగా ఉందని అంటున్నారు ప్రజలు. మందమర్రి పట్టణానికి చెందిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి విషయంలో.. గత కొంతకాలంగా చెన్నూరు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే, ఎంపీలు ఏ నిర్ణయం తీసుకోలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని పట్టణ కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఈ పట్టణ అధ్యక్ష పదవి విషయంలో గత కొంతకాలంగా రోజుకో కొత్త విషయం బయటపడుతూ.. పట్టణ ప్రజలను ,పదవి ఆశావాహుల్ని కలవరపెడుతోంది. తాజా పరిణామంలో వలసవాదుడే కాకుండా.. పట్టణానికి చెందిన ఒక కాంట్రాక్టర్ని అధ్యక్ష పదవి రేసులోకి జిల్లా కాంగ్రెస్ నాయకత్వమే స్వయంగా తెరపైకి తెస్తున్నట్లుగా గుసగుసలు వినబడుతున్నాయి. ఒకవేళ అదే నిజమైతే..ఆ కాంట్రాక్టర్ పట్టణంలో ఇంతకుముందు నిర్మించిన నిర్మాణాలను ప్రజలు గానీ ..ప్రభుత్వ అధికారులు గానీ మెచ్చుకున్న పాపాన పోలేదు. ఇదేంటి..ఈ నిర్మాణం ఇలా చేశావని ప్రభుత్వ అధికారులు నిలదీస్తే. . ఆ అధికారులను బెదిరింపులకు గురిచేసి ,నాకు ఎమ్మెల్యే , ఎంపీ మద్దతు ఉంది...మీరేం చేసుకుంటారో చేసుకోండంటు.. ప్రభుత్వ అధికారులనే హడలెత్తించిన సందర్భాలు కోకొల్లలు అంటున్నారు. ఈ దొరవారి లీలల వల్ల ఇప్పటికే..కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు దాదాపుగా దూరమయ్యారంటూ మందమర్రి పట్టణంలో బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పార్టీ సీనియర్ నాయకులు, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బడా నాయకత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకోని పక్షంలో.. పార్టీ భారీ ప్రమాదంలో పడనుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తి కానే లేదు ,ఎమ్మెల్యే ఇచ్చిన 45 వేల ఉద్యోగాలకు ప్రణాళికే షురూ గానే లేదు , పట్టణ ప్రధమ హామీ లెదర్ ఫ్యాక్టరీ ప్రారంభం కంటి చూపు మేరలోనే లేదు. ఎన్నికల సమయంలో మందమర్రి పట్టణంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలానే ఉన్నాయి. ఇవన్నీ పట్టణ ప్రజలు గ్రహిస్తున్నారు. ఇవన్నీ పక్కనపెట్టి కనీసం చివరికి పట్టణ అధ్యక్ష పదవి అయినా.. పార్టీ కోసం అహర్నిశలు పని చేసిన సీనియర్ నాయకులకు అదే విధంగా సత్ప్రవర్తన కలిగిన వ్యక్తులకు ఉన్నతమైన పదవి అప్ప చెప్పచ్చు కదా అంటున్నారు పట్టణప్రజలు. ఇప్పటికే ..మొన్న నిర్వహించిన మున్సిపాలిటీ ఎలక్షన్లో విపరీత నిర్ణయాల వల్ల పార్టీ గెలుపు బోల్తా కొట్టి పెను ప్రమాదంలో పడింది అనేది యాది మరిచి, ఇంత జరిగిన ముఖ్యమైన నిర్ణయాల విషయంలో..ఏ నాయ కుని మాటలు నమ్మకుండా.. మెజా రిటీ అభిప్రాయం తీసుకోవాలంటు న్నారు కాంగ్రెస్ పార్టీ మనుగడ కోరే నాయకులు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదంటున్నారు.

# అబాకస్ పోటీల్లో సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**వాస్తవం : హన్మకొండ :**
పోచమ్మకుంట, నైంనగర్‌లోని సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి మరియు జోనల్ స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పలు బహుమతులు గెలుచుకున్నారు. 1వ తరగతి చదువుతున్న వి. రిత్విక్ జూనియర్ లెవల్-1 విభాగంలో ప్రథమ బహుమతి సాధించాడు. 3వ తరగతి విద్యార్థి వీక్షిత్ జూనియర్ లెవల్-3 విభాగంలో ప్రథమ బహుమతి అందుకున్నాడు. 4వ తరగతి విద్యార్థిని శ్రావిక సీనియర్ లెవల్-1 విభాగంలో మూడవ బహుమతి గెలుచుకుంది. 5వ తరగతి విద్యార్థిని పర్ణిత సీనియర్ లెవల్-2 విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. ఈ విజయాలతో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను సెయింట్ మేరీస్ హై స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు అభి నందించారు.






## ఇఫ్తార్ వేడుకను ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫహీం



**వాస్తవం : జూబ్లీహిల్స్**
ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, వివిధ మతాల ప్రజలు ఇఫ్తార్ విందులో పాల్గొని మతసామరస్యాన్ని చాటిస్తారు. అటువంటి అటువంటి వేడుక అయిన ఇఫ్తార్ పార్టీని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫహీం ఆధ్వర్యంలో ఎల్ఎన్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, ,హర్షద్, గౌతమ్ యాదవ్, నాగేష్‌తో పాటు మాజీ కార్పొరేటర్ రాజకుమార్ పటేల్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి శాలువాతో ఘనంగా సన్మానించారు ఫహీం. ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మాన్యశ్రీ కాన్షిరాం జయంతి



**వాస్తవం : కోనరావుపేట**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాలలో మాన్యశ్రీ కాన్షిరాం విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు దొబ్బల స్వామీ ఆధ్వర్యంలో కాన్షిరాం 92వ జయంతి వేడుకలను పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న కోనరావుపేట మార్కెట్ కమిటీ చెర్మన్ కచకాయల ఎల్లయ్య మరియు గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు మాట్లాడుతూ అంబెడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ఎస్సి , ఎస్టీ ,ఓబీసీ , మైనార్టీలు అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు మాన్యశ్రీ కాన్షిరాం అన్నారు .అనంతరం అంభోజ వెంటేష్ కాన్షిరాం జయంతి సందర్భంగా వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి , వార్డు సభ్యులు బుర్ర రమేష్ , కనకసిద్దిరాములు , ప్రణీత భూమేష్ , ఉపాధ్యక్షుడు ప్రభాకర్ , కోశాధికారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మృతుడికి గ్రామస్తులు సహకారంతో అత్యక్రియలు

**వాస్తవం : కోనరావుపేట**



కోనరావుపేట మండలం వెంకటరావుపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పుల రవి అనారోగ్య కారణంగా అకాల మరణం చెందారు. రవి అంత్యక్రియలను సైతం ఊరందరు ఏకమై వెన్నుదన్నుగా నిలిచి ఘనంగా నిర్వహించారు. ఆ కుటుం బానికి అండగా ఊరందరం నిలిచి ఉన్నామని ధైర్యం ఇచ్చారు.రవి, గల్ఫ్ బాట పట్టి అక్కడ సరైన ఉద్యోగం దొరక్క అనేక వ్యయప్రయాసలు పడి, చివరికి ఆరోగ్యం సహకరించక ఇంటి కొచ్చాక స్థోమత లేక సరైన వైద్యం చేయించుకోలేక మృతి చెందాడు.వారి దీన స్థితిని చూసి మన గ్రామానికి చెందిన ధర్మపురి ఎన్ఐ గురుక మహేష్ వారి కుటుంబానికి అండగా నిలిచి, ఇంటికి అవసరమైన నిత్యావసర వస్తువులు ఆదివారం సర్పంచ్ చేతుల మీదుగా అందజేసారు. వారు ఊరిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, తన వంతు సహాయం అందిస్తూ వస్తున్నారు. వారి గొప్ప మనసును అందరు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మంతెన గీతాంజలి -సంతోష్ , ఉప సర్పంచ్ బుట్టి వంశీ, వార్డు సభ్యు లు కుమ్మరి దేవదాస్ కుమార్ నితీష్, నవీన్, సందు రవిబాబు, కాంగ్రెస్ యువజన నాయకులు నాలుక వేణు, బైరగోని సుదర్శన్, గురుక బాలయ్య, మహిపాల్ రెడ్డి, గ్యాస్ మల్లేశం, కదిరె మల్లయ్య, జోగ్రీగ మల్లేశం, వేణు, సందు రవి, కుమ్మరి దేవదాస్, సందు రవి బాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షు లు కామిండ్ల రాజు కరణాల భూమయ్య కామెండ్ల చంద్రయ్య పాల్గొన్నారు.

## 22న రైతు భరోసా మొదటి విడత నిధులు

ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధులు విడుదల విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఈ మేరకు రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లు బదిలీ చేయనున్నారు. రెండో విడతగా 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల అవ్వనున్నాయి. మూడు విడతల్లో కలిపి మొత్తంగా రైతుల ఖాతాల్లోకి సుమారు రూ.9 వేల కోట్లు చేరనున్నాయి.

# రిటైర్డ్ ఉద్యోగుల చావుకు రేవంతే బాధ్యుడు

(మొదటి పేజీ తరువాయి)


తెచ్చిందని మండిపడ్డారు. పెండింగ్ డీఏలు ఇస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే మాట తప్పారని విమర్శించారు. ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ఇవ్వడానికి మనసు రావడం లేదని ధ్వజమెత్తారు.రూ.10 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగులు అడిగితే.. 'నన్ను కోసుకొని తిన్నా డబ్బు లు లేవు' అన్న రేవంత్‌రెడ్డికి రూ.96 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచి, మూసీ అభివృద్ధి కోసం 10వేల ఇండ్లు కూల్చడానికి సిద్ధం అయ్యాడని దుయ్యబట్టారు. బడా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లిస్తూ, ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు డబ్బులు ఇస్తారు కానీ ఉద్యోగులకు ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కమీషన్ ఇచ్చే వారికే డబ్బులు ఇస్తారని, కమీషన్ ఇవ్వరని ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రిటైర్డ్ ఉద్యోగులకు నెలలోపే బెనిఫిట్స్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 92వేల మంది ఉద్యోగులు కేసీఆర్ హయాంలో రిటైర్డ్ అయితే వెంటనే డబ్బులు చెల్లించినట్టు చెప్పారు. ఉద్యోగుల గొంతుకగా అసెంబ్లీలో పోరాటం చేసి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.లక్షా యాభై ఐదు వేల కోట్ల అప్పులు తెచ్చిందని అన్నారు. రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ పెడుతున్నారని, అందులో రూ.పదివేల కోట్లు రిటైర్డ్ ఉద్యోగుల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మోగిన ఎన్నికల భేరి

## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం

- కేరళ,అస్సాం,పుదుచ్చేరికి : ఏప్రిల్ 9న
- తమిళనాడుకు : ఏప్రిల్ 23 (ఒకేదశలో)
- బెంగాల్‌కు : ఏప్రిల్ 23,29న పోలింగ్ (రెండు దశల్లో)
- మే 4న అన్ని రాష్ట్రాల ఫలితాల విడుదల
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం




**దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరుగనున్నాయి. తమిళనాడులో కూడా ఒక దశలో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రం రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29న ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.**

### అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్

ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే పలు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్టు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపురలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న, గుజరాత్, మహారాష్ట్రలోని మూడు శాసనసభ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనున్నట్టు చెప్పారు. మే 4న ఫలితాలు ప్రకటించనున్నట్టు వెల్లడించారు.

### పశ్చిమబెంగాల్

మొత్తం సీట్లు-294, మెజార్టీ మార్క్-147
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
టీఎంసీ-213, బీజేపీ -77, ఇతరులు-2

### తమిళనాడు

మొత్తం సీట్లు-234, మెజార్టీ మార్క్-118
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
డీఎంకే :159,అన్నాడీఎంకేం :75,
ఇతరులు: 0

### అస్సాం

మొత్తం అసెంబ్లీ స్థానాలు -126
మెజార్టీ -64 గత అసెంబ్లీ ఎన్నికల
ఫలితాలు:బీజేపీ-60 కాంగ్రెస్-29
ఇతరులు-37

### కేరళ

మొత్తం స్థానాలు-140, మెజార్టీ మార్క్-71
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
ఎల్డీఎఫ్-99,యూడీఎఫ్-41, ఇతరులు-0

### పుదుచ్చేరి

మొత్తం అసెంబ్లీ సీట్లు-30, మెజార్టీ -16
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
ఎన్డీయే-16 యూడీఎఫ్-9 ఇతరులు-5

**ఐదు రాష్ట్రాలు, యూటీల్లోని మొత్తం 824 శాసనసభ స్థానాలకు ఎన్నికలు**

**ఓటు వేయనున్న 17.4 కోట్ల మంది ఓటర్లు**

**షెడ్యూల్ ప్రకటనతో ఈ రాష్ట్రాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి**

#### వివాదాలపై స్పందించబోం..

**ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు.**

#### ఈవీఎంల కంటే ముందే బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి

ఓట్ల కౌంటింగ్‌లో పారదర్శకత పెంచేందుకు పలు చర్యలు చేపట్టినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ పూర్తయ్యే రెండు రౌండ్లకు ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి చేస్తామని చెప్పారు. కౌంటింగ్ పూర్తయిన 72 గంటల్లోగా, ఎన్నికలకు సంబంధించిన మొత్తం గణాంకాలను ఈసీఐనెట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న, తమిళనాడు మే 10, అస్సాం మే 20, కేరళ మే 23, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగియనున్నది. బెంగాల్‌లో 6.4 కోట్ల మంది , తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.7 కోట్లు, అస్సాంలో 2.5 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 15 : దేశ రాజకీయాల్లో అత్యంత కీలకంగా భావిస్తున్న మరో ఎన్నికల ఘట్టానికి నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. దేశంలో అందరి దృష్టి కేంద్రీకృతమై ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29వ తేదీల్లో కేవలం రెండు దశల్లోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. తమిళనాడు, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్ సంధు, వివేక్ జోషితో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎన్నికల జరగనున్న నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని సీఈసీ పేర్కొన్నారు. కాగా, ఈ అన్ని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటిస్తారు. ఈ ఎన్నికలతోపాటు గోవా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు ఏప్రిల్ 9న జరగనుండగా, గుజరాత్, మహారాష్ట్రలో ఉప ఎన్నికలు ఏప్రిల్ 23న నిర్వహిస్తారు.ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాపై వివాదాలు, కేసుల గురించి తాను మాట్లాడబోనన్నారు. ఈ దేశ చట్టాలు, ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. తప్పుడు సమాచారం, డీప్ ఫేక్ వార్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని గమనించి ఎఫ్ఐఆర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. రాజకీయ పార్టీల, నేతల ప్రకటనల్ని తాము పట్టించుకోబోమని, వాటికి ప్రతిస్పందించలేమని అన్నారు. ఎన్నికలకు ముందు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడంపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విధాన నిర్ణయాలు తీసుకునే అధికారం ఉందని, కానీ.. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఏ నిర్ణయాన్నీ అనుమతించబోమని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ నూటికి నూరుశాతం పారదర్శకత ఉండేలా వెబ్ కాస్టింగ్ జరుగుతుందని, ప్రతి రెండు గంటలకోసారి పోలైన ఓట్ల సంఖ్యను ప్రకటిస్తామని చెప్పారు.

#### బెంగాల్‌లో తొలిదశకు 30న నోటిఫికేషన్..

పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈ నెల 30న జారీ అవుతుందని సీఈసీ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ఏప్రిల్ 6 చివరి తేదీ అని, ఉపసంహరణ ఏప్రిల్ 9 వరకు చేసుకోవచ్చని అన్నారు. ఏప్రిల్ 23న తొలి దశ పోలింగ్ జరుగుతుందన్నారు. రెండో దశకు ఏప్రిల్ 2న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు, నామినేషన్లు దాఖలుకు చివరి తేదీ ఏప్రిల్ 9 కాగా, ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 23 అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29న రెండోదశ పోలింగ్ జరుగుతుందన్నారు. ఇక తమిళనాడు ఎన్నికలకు మార్చి 30న నోటిఫికేషన్ ప్రకటిస్తారు. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఏప్రిల్ 6 కాగా, ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 9. తమిళనాడులో ఏప్రిల్ 23న ఓటింగ్ జరుగుతుంది. కేరళ, అసోం, పుదుచ్చేరిలో ఎన్నికలకు మార్చి 16న నోటిఫికేషన్ జారీ అవుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 23.

#### 17.4 కోట్ల మంది ఓటర్లు..

తమిళనాడు, బెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో మొత్తం 824 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17.4 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. వీరిలో అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 6.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.70 కోట్లు, అసోంలో 2.50 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఐదు రాష్ట్రాల్లో 2.19 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, దాదాపు 25 లక్షల మంది ఎన్నికల అధికారులు ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారు. 126 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న అసోం అసెంబ్లీ పదవీకాలం మే 20న ముగియనుండగా, 30 నియోజకవర్గాలున్న పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగుస్తుంది. కాగా, 234 నియోజకవర్గాలున్న తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10న, 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీ పదవీకాలం మే 23న, 294 స్థానాలున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న ముగియనుంది.